# తరంగాలు

**రిపోర్టర్లు కావలెను**

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

16 మార్చి 2024

సంపుటి : 01

సంచిక : 288

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## నేడే ఎన్నికల నోటిఫికేషన్

- షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం
- నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన
- షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు




న్యూఢిల్లీ,మార్చి15(ఆర్ఎన్ఎ):సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్దంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ -మిగతా 3 లో

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్




- కవిత ఫోన్లు, పీఏ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఈడీ
- కవితను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు
- విమానంలో కవితను ఢిల్లీకి తరలించే అవకాశాలు

తరంగాలు -హైదరాబాద్,

భారాస ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలోని 8మంది అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించారు. ఏ ప్రాతిపదికన అరెస్టు చేస్తారంటూ ఈడీ అధికారులను కవిత ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కవిత నివాసం వద్దకు భారాస కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేంద్ర ప్రభుత్వం, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పలేదని భారాస లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, ఎన్నికల ముందు అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు భారాస నేతలు కవిత నివాసం వద్దకు చేరుకున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను అరెస్ట్‌కు ముందు ఇఆ అధికారులు.. ఆమెకు అరెస్ట్ వారంట్‌తో పాటు సెర్చ్ -మిగతా 2 లో



**రాష్ట్రపతికి స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి...**

తరంగాలు/హైదరాబాద్:రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ శుక్రవారం హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఆమెకు గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. నగరంలో జరిగే ప్రపంచ ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని రాష్ట్రపతి ప్రారంభించనున్నారు.

# మాది ప్రజాప్రభుత్వం గడీల పాలన కాదు



- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నాం
- సంక్షేమంతో వందరోజుల్లోనే ప్రజల మన్నన పొందాం
- సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తరంగాలు-హైదరాబాద్,:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మితో మొదలు ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచిందన్నారు. మొదటిది మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. ఎక్కువ మంది ఆర్టీసీ -మిగతా 3 లో

## ప్రతిపక్షాలను వేధించడమే కాంగ్రెస్ లక్ష్యం

-ఎమ్మెల్యే తమ్ముడిపై అక్రమ కేసుల బనాయింపు
-మీడియా సమావేశంలో హరీష్ రావు ఆగ్రహం



తరంగాలు-సంగారెడ్డి,

ప్రజలకు సేవ చేయడం కంటే ప్రతిపక్షాలను వేధించడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆ పార్టీలో చేరకుంటే అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పటాన్‌చెరు మండలం లక్డారంలో మైనింగ్‌కు అనుమతులు ముగిసినా పనులు చేస్తున్నారంటూ -మిగతా 2 లో



**ఈడీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు చుక్కెదురు**

తరంగాలు/న్యూఢిల్లీ,: ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురైంది. ఈడీ జారీ చేసిన సమన్లపై స్టే ఇచ్చేందుకు సెషన్స్ కోర్ట్ ఆఫ్ రూస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. హాజరు మినహాయిపు కోసం ట్రయల్ కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని కేజ్రీవాల్ లాయర్లకు సెషన్స్ కోర్టు సూచించింది. లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. దాదాపుగా ఎనిమిది సార్లు సమన్లు ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. దీంతో ఆయన హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ వేశారు. విచారించిన సెషన్స్ కోర్టు అందుకు నిరాకరించింది. ఈడీ ఇప్పటి వరకు ఎనిమిది సార్లు కేజ్రీవాల్‌కు సమన్లు -మిగతా 3 లో

## ఇడుపులపాయ వేదికగా నేడు అభ్యర్థుల జాబితా




- రంగం సిద్ధం చేసిన వైకాపా నాయలు
- నేడు ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద జగన్ నివాళి
- 18న శ్రీకాకుళం నుంచి ఎన్నికల ప్రచారం ఖరారు

తరంగాలు-అమరావతి

లోక్‌సభతో పాటు ఆంధప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు నేడుషెడ్యూల్ ప్రకటించనుంది కేంద్ర ఎన్నికల సంఘం.ఈ నేపథ్యంలో కోడ్ తక్షణం అమలులోకి రానుండగా.. అభ్యర్థుల ఖరారు.. ఎన్నికల ప్రచారాల హోరుతో ప్రధాన పార్టీలు -మిగతా 3 లో

## యడ్యూరప్పపై లైంగిక దాడి కేసు

-దర్యాప్తును సీఐడీకి అప్పగింత



తరంగాలు-కర్ణాటక,

కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్పపై పోక్సో చట్టం కింద లైంగిక వేధింపుల కేసును డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) కర్ణాటక అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలోని సీఐడీకి అప్పగించారు. తన కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బీఎస్ యడ్యూరప్పపై ఓ మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిబ్రవరి 2వ తేదీన బెంగళూరుకు సంబంధించిన ఈ వ్యవహారంపై పోలీసు ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. 17 ఏళ్ల బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా, బెంగళూరులోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో బీఎస్ యడియూరప్పపై పోక్సో, 354 కింద కేసు నమోదైంది. అయితే కర్ణాటక డీఐజీ ఈ కేసును ఏడీజీపీ ఆధ్వర్యంలోని సీఐడీకి అప్పగించారు.ఫిర్యాదు ప్రకారం, ఆరోపించిన లైంగిక వేధింపు ఫిబ్రవరి 2న జరిగింది, ఒక మోసం కేసులో -మిగతా 3 లో

# ఎమ్మెల్సీ కవితకు ఈడి షాక్



- బృందాలుగా వచ్చి కవిత ఇంట్లో సోదాలు
- స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన అధికారులు
- ఆమె ఫోన్లను సీజ్ చేసిన అధికార బృందం
- సోదాల సమయంలో ఇంట్లోనే ఉన్న కవిత, ఆమె భర్త
- ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- తాజా పరిణామాలతో కెసిఆర్‌తో సమావేశమైన బిఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఇంటిపై ఐటీ, ఈడీ సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ నుంచి కవిత నివాసానికి వచ్చిన 10 మంది అధికారుల బృందం ఈ సోదాలు చేపట్టింది. ఐటీ, ఈడీ అధికారులతో కలిసి జాయింట్‌గా.. మొత్తం నాలుగు టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు కవిత నివాసం ముందు భారీగా పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు.. పెద్ద ఎత్తున కవిత ఇంటికి చేరుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఈ సోదాలతో బీఆర్ఎస్‌లో ఒకింత ఆందోళన మొదలైంది. కాగా.. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత నిందితురాలుగా ఉన్న విషయం తెలిసిందే. పలుమార్లు విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ ఈ మధ్య హాజరుకాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు షాక్ తగిలింది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులతో కలిసి ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు మహిళా అధికారులతో సహా 10 మంది అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. కవితతో పాటు ఆమె భర్త వ్యాపారాలపైనా ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇంట్లోకి ఎవరినీ అనుమతించడం లేదు. ఈ క్రమంలో కవిత రెండు ఫోన్లను అధికారులు సీజ్ చేశారు. ఆమె స్టేట్‌మెంట్ ను రికార్డు చేసినట్లు సమాచారం. మరోవైపు, కవిత నివాసం దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కవిత ఇంటికి చేరుకున్న ఈడీ అధికారులు దాదాపుగా మూడు గంటల పాటు సోదాలు చేపట్టారు. ఇంట్లోనే కవితో పాటుగా ఆమె భర్త అనిల్ ఉన్నారు. సుప్రీంకోర్టులో కేసు ఉన్నా.. సోదాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు కవిత న్యాయవాది సోమా భరత్.



## సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ కవిత ఛాలెంజ్ పిటిషన్



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు తిరుగుతోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దూకుడు పెంచారు. ఇందులు ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ ఎమ్మెల్సీ కవితను శుక్రవారం సాయంత్రం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారు. అనంతరం ఎయిర్ట్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నారు. ఈడీ అధికారులు తనను అరెస్ట్ చేయడంపై సవాలు చేస్తూ ఆమె శనివారం సుప్రీం కోర్టులో ఛాలెంజ్ పిటిషన్‌ను దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేసి తీసుకెళ్లేముందు ఆమె బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేశారు. చట్టంపై తనకు నమ్మకం ఉందని, న్యాయస్థానంలో తాను గెలిచి వస్తానని ధీమా వ్యక్తం చేశారు. కవిత అరెస్ట్‌తో బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున ఆమె ఇంటికి తరలివచ్చారు. బీజేపీపై ఆరోపనలు చేస్తూ నినాదాలు చేశారు. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వెళ్లే ముందు కవిత కొడుకు ధైర్యం చెప్పారు. అలాగే భర్త సైతం కవితను ధైర్యం చెప్పారు. ఈ కేసులో ఎన్ని అడ్డంకులు ఎదురైనా భయపడేది లేదని, కోర్టులో తనకు న్యాయం జరుగుతుందని ఆమె ధీమా వ్యక్తం చేస్తూ కారులో బయలుదేరి శంషాబాద్ ఎయిర్‌ఫోర్టకు బయలుదేరారు. కాగా, కవితకు నేడు ఢిల్లీలో వైద్య పరీక్షలు చేసిన అనంతరం కోర్టులో హాజరు పర్చనున్నారు. అయితే శంషాబాద్ ఎయిర్ట్ నుంచి బయలుదేరిన కవిత నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకోనున్నారు. రాత్రి ఈడీ కార్యాలయాంలో కవిత ఉండనున్నారు. శనివారం వైద్య పరీక్షల అనంతరం రౌస్‌అవెన్యూ కోర్టులో హాజరు పర్చనుంది ఈడీ.



## కవిత అరెస్ట్ సక్రమమే

దిల్లీ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశాక ఢిల్లీకి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఉదయం నుంచి సుదీర్ఘ సోదాల అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కవిత అరెస్టుపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ ÷ర్ అయ్యారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఈడీ అధికారులు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ - పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం. 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ పేరుతో అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'ఎంఎల్‌సీ కవిత.. మనీల్యాండరింగ్ నిరోధక చట్టం -2002 కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడ్డారని విశ్వసించేందుకు నా వద్ద కారణాలు ఉన్నాయని ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న జోగేందర్ అనే నేను తెలియజేస్తున్నాను. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్(1) కింద నాకు ఉన్న అధికారాల మేరకు ఎంఎల్‌సీ కవితను అరెస్ట్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను. సాయంత్రం 5 గంటలకు అరెస్ట్ చేశాం. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీలతో కూడిన రిపోర్టును కవితకు అందజేశాం.' అని నోటీసులో పేర్కొన్నారు. అరెస్టుపై స్పందించిన కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఈడీ అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. ఈ అరెస్టును అక్రమ అరెస్టుగా అభివర్ణించిన గులాబీ నేతలు న్యాయపరంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొంటామని అన్నారు. కవిత తరలింపునకు ఆటంకాలు లేకుండా రోప్ పార్టీ ఏర్పాట్లు చేశారు. అరెస్టుని అడ్డుకోవద్దని, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా



## కవిత అరెస్ట్ - ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

- ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ సరికాదు
- ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను ప్రశ్నించిన కేటీఆర్

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఇంట్లోకి వెళ్లిన హరీష్ రావు, కేటీఆర్ అధికారులతో వాదనకు దిగారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ.. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. అరెస్టు చేయమంటూ సుప్రీంకోర్టుకు తెలిపి ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారంటూ నిలదీశారు. అధికారులు కోర్టుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ కావడంతో ఆమె ఇంటి దగ్గర హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కవిత ఇంటి ముందు బీఆర్ఎస్ శ్రేణుల నిరసనకు దిగడంతో భారీగా పోలీసులు మోహరించారు. కవిత ఇంటికి కేటీఆర్, హరీష్‌రావు చేరుకున్నారు. రాత్రి 8.45 నిమిషాలకు కవితను ఢిల్లీకి తరలించనున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కవిత నివాసం వద్ద నిరసనకు దిగిన ఆమె అనుచరులు బీజేపీ, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టుకు చెప్పిన ఈడీ ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. చట్టానికి వ్యతిరేకంగా ఈడీ వ్యవహరిస్తోంది. రాజకీయంగా కేసీఆర్, భారాసను బలి చేయడానికి నరేంద్రమోదీ కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది.



పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారు. ఇదో విఫలప్రయత్నం. ఎట్టి పరిస్థితుల్లో మా పార్టీ నేతలు ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు. దీనిపై ప్రజాక్షేత్రంలో రాజకీయంగానే ఎదుర్కొంటాం. చట్ట పరంగా న్యాయస్థానాల్లో పోరాడుతాం. ఎమ్మెల్సీ కవితకు భారాస పార్టీ, తెలంగాణ సమాజం అండగా ఉంటుందని మాజీ మంత్రి, భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కేసు కోర్టులో ఉండగా.. దాడులు ఎలా చేస్తారంటూ బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాది సోమ భరత్ కుమార్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో కవిత కేసు పెండింగ్‌లో ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా ఈడీ అధికారులు కవిత ఇంటికి ఎలా వస్తారు?. ఢిల్లీ నుంచి ఈడి అధికారులు ఇలా రావడం కరెక్ట్ కాదు. ఎలాంటి చర్యలు తీసుకోమని కోర్టులో ఈడీ చెప్పింది. ఈనెల 19న సుప్రీంకోర్టులో కవిత కేసు విచారణ ఉందని తెలిపారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

(మొదటి తరువాయి)

వారెంట్ ఇచ్చారు. దీనికి సంబంధించి కవితతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు నోటీసులిచ్చినట్లు తెలిసింది. కవితను ఢిల్లీ తరలించే అవకాశముంది. ఆప్ నేతలకు సౌత్‌గ్రూపు రూ.100 కోట్లు హవాలా రూపంలో ముడుపులిచ్చింది. తద్వారా మద్యం విధానం తమకు అనుకూలంగా ఉండేలా చూసుకుంది. అరుణ్‌పిల్త్లెకి క్రియేటివ్ డెవలపర్స్ భాగస్వాములు, రవిశంకర్ చెట్టి రూ.5 కోట్లకు హైదరాబాద్‌లో భూమి అమ్మారన్న ఆరోపణలున్నా వారెవరూ అరుణ్‌పిల్త్లెను కలవలేదు. ఈ ఒప్పందాన్ని ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ గ్రూప్‌నకు చెందిన శ్రీహరి చర్చలు జరిపి ఖరారు చేశారు. భూమి కొనుగోలు నిమిత్తం సంస్థకు ఒకరు డబ్బులు బదిలీ చేస్తారని చెప్పిన శ్రీహరి.. ఎవరు డబ్బులు బదిలీ చేశారనేది రవిశంకర్ చెట్టికి చెప్పలేదు. అయితే, ఎన్‌గ్రోత్ కాపిటల్ పేరుతో ఫీనిక్స్ గ్రూపునకు చెందిన శ్రీహరి ఆ భూమిని కొనుగోలు చేసినట్లు బుచ్చిబాబు తన వాంగ్మూలంలో చెప్పారు. ఆ సమయంలో ఫీనిక్స్ గ్రూపునకు సీవోవోగా శ్రీహరి ఉన్నారు. దీంట్లో కవిత భర్త అనిల్‌కుమార్ కూడా భాగస్వామి. కవిత తెలంగాణలో పెద్ద రాజకీయ నాయకురాలు కావడంతో మార్కెట్ రేటు కంటే తక్కువకే భూమి కొనుగోలు చేశారు. దీంతోపాటు కవిత మరో ప్రాపర్టీ కూడా కొనుగోలు చేశారు. 25వేల చదరపు అడుగుల ప్రాపర్టీకి సంబంధించిన పేపర్ వర్క్‌ను బుచ్చిబాబు, శ్రీహరి పూర్తిచేశారు. మార్కెట్ ధర చదరపు అడుగు రూ.1,760 ఉంటే రూ.1,260 మాత్రమే చెల్లించారు. కవితతో గణనీయమైన ఆర్థిక లావాదేవీలున్న వ్యక్తి రవిశంకర్‌తో భూమి కొనుగోలుకు చర్చలు జరిపినట్లు నిర్ధారణకు వచ్చాం. ఇండోస్పిరిట్స్‌లో కవిత తరఫున అరుణ్ పి÷-లశై ప్రతినిధిగా వ్యవహరించి రూ.32.86 కోట్లు అందుకున్నారు. పిల్త్లె సూచన మేరకు రూ.25.5 కోట్లు నేరుగా ఇండోస్పిరిట్స్ నుంచి పిళ్లై ఖాతాకు బదిలీ అయ్యాయి. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో మద్యం దుకాణం నిమిత్తం ఎన్‌వోసీ కోసం జీఎంఆర్ గ్రూపునకు చెందిన బీవీ నాగేశ్వరరావుతో మాగుంట రాఘవ, ఎంపీ ఎంస్ రెడ్డి చర్చలు జరిపారు. ఎంఎస్ రెడ్డి వాట్సాప్ సందేశాల ద్వారా ఇది వెల్లడైంది. వ్యాపారంలో భాగస్వాములై ఎన్‌వోసీ ఇవ్వాలని జీఎంఆర్‌ను కోరినట్లు తేలింది. ఇండోస్పిరిట్స్‌లో అరుణ్ పిళ్లై ప్రాక్సీ భాగస్వామి. ఇండోస్పిరిట్స్ నుంచి లాభాలు తన నుంచి కవితకు చేరడంపై అరుణ్‌పి÷-లశై సేట్‌మెంట్ల ద్వారా వెల్లడైంది. ఏప్రిల్ 2022లో ఢిల్లీలోని ఓ హోటల్లో విజయ్‌నాయర్‌తో కవిత, అరుణ్‌పిళ్లై సమావేశమయ్యారు. వ్యాపార కార్యకలాపాలు కుంటుపడుతున్న నేపథ్యంలో చెల్లించాల్సిన లంచాలు రికవరీ చేయడంపై చర్చించారు. హోటల్ రికార్డుల దీన్ని ధ్రువీకరించుకున్నాం. దినేష్ ఆరోరా, అరుణ్‌పిల్త్లె వాంగ్మూలాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. కిక్‌బ్యాక్‌ల రూపంలో సొమ్ములు వెనక్కి మళ్లించే పనులను అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్లై నిర్వహించినట్లు ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలమిచ్చారు. సౌత్‌గ్రూప్ నుంచి కిక్‌బ్యాక్‌లను విజయనాయర్ అందుకుంటున్నారన్నారు. విజయ్‌నాయర్‌కు డబ్బు అవసరమని బుచ్చిబాబు ఫోను నంబర్ల ద్వారా చేసిన వాట్సాప్ సందేశాల ద్వారా ధ్రువీకరణ అయింది. దీంట్లో



'వీ'కి డబ్బు కావాలి అంటే విజయ్‌నాయర్‌కు డబ్బు అవసరమని అర్థమని బుచ్చిబాబు తెలిపారు. ఢిల్లీ, హైదరాబాద్ హోటళ్లలో జరిగిన సమావేశాల్లో సౌత్‌గ్రూపు నుంచి విజయ్‌నాయర్‌కు డబ్బులు పంపడంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు కూడా బుచ్చిబాబు తెలిపారు. క్రియేటివ్ డెవలపర్స్ ఖాతాకు డబ్బు మళ్లించడం కూడా బుచ్చిబాబు నోట్స్ ద్వారా తెలిసింది. కవిత తరఫున ఇండోస్పిరిట్స్ నుంచి వచ్చిన లాభాలను అరుణ్ పి÷-లశై అందుకొని ఆమె ఆదేశాల మేరకు పెట్టుబడులు పెట్టాల్సి ఉందని ధ్రువీకరణ అయింది. భూముల కొనుగోలులో శ్రీహరి సూచనల మేరకు కవిత తరఫున సొమ్ములు బదిలీ చేయడం వరకే పిళ్లై పాత్ర పరిమితమని తేలింది. అయితే, మే 2022 నుంచి రిజిస్టర్ కాకుండా ఉన్న భూమి 11.10.22న అరుణ్‌పిళ్లై భార్య పేరు మీద రిజిస్టర్ కావడం అరుణ్‌పి÷-లశై ప్రయోజనం కోసమేనని, కవితకు లాభదాయకం కాదని దర్యాప్తులో తేలింది. అరుణ్‌పి÷-లశై ఆదేశాల మేరకే ఇండో స్పిరిట్స్ నుంచి ఆంధ్రప్రభ పబ్లికేషన్స్, ఇండియా అహెడ్‌లకు రూ.కోటి, రూ.70 లక్షలు బదిలీ చేసినట్లు సమీర్ మహేంద్రు తెలిపారు. దీనికి మద్దతుగా ఎలాంటి రికార్డు లేదు. అయితే, అరుణ్ పిల్త్లె చెప్పినట్లుగా ఈ సంస్థలు ఇండో స్పిరిట్స్ లేదా అరుణ్ పిళ్లైకి ఎలాంటి ఈవెంట్ నిర్వహించలేదు. ఆయా సంస్థలకు ఇచ్చిన సొమ్ము ఇప్పటివరకూ వెనక్కి ఇవ్వలేదు. గౌతమ్ ముత్తాకు అరుణ్‌పిళ్లై బదిలీ చేసిన రూ.4.76 కోట్లు, అభిషేక్‌కు రూ.3.85 కోట్లు బదిలీ రుణం తిరిగి ఇవ్వమని చెప్పినప్పటికీ కాలక్రమేణా ఎలాంటి రుణం లేదని పిల్త్లె పేర్కొన్నారు.

# ప్రతిపక్షాలను వేధించడమే కాంగ్రెస్ లక్ష్య

(మొదటి తరువాయి)



ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనని గాలికి వదిలేసింది. అక్రమ కేసులు పెట్టి మా ఎమ్మెల్యేలను గుంజుకునే ప్రయత్నం చేస్తోంది. వందల మంది పోలీసులు వెళ్లి వేకువజామున 3 గంటలకు అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారు?అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. ఏదో ఒకవిధంగా జైలుకు పంపాలని చూస్తున్నారు. బెదిరించి లొంగదీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలనుకుంటున్నారు. అధికార పార్టీ నేతలకు అక్కడ క్రషర్లు ఉన్నాయి. వాటికి అనుమతులు లేకపోయినా నడుస్తున్నాయి. భారాస నేతలను టార్గెట్ చేస్తున్నారు. మంత్రి ఆదేశాలతో మేం దాడులు చేస్తున్నామని స్వయంగా ఆర్డీవో చెప్పారు. ఈ విషయంలో న్యాయపోరాటం చేస్తాం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు శిక్ష వేస్తాం అని హరీశ్‌రావు అన్నారు. అరెస్టు చేసేటప్పుడు ప్రొసీజర్ ఉంటుందని.. ప్రజాస్వామ్య రహితంగా అరెస్టు చేయటం ఘోరమన్నారు. పదేళ్లలో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదన్నారు. బెయిలబుల్ అఫెనెన్స్ ఉన్నా ఏదో విధంగా క్యారెక్టర్ డామేజ్ చేసి లొంగ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి రాజనర్సింహ ఆదేశాలతోనే అధికారులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మూడునెలల కాల వ్యవధిలో మూడవ కేసు పెట్టారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. ప్రతిపక్షాలపై గోబెల్స్ ప్రచారం చేస్తూ.. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్ని అనుమతులు ఉన్నా వేధించే కార్యక్రమం చేయటం తప్పు అని.. న్యాయస్థానానికి వెళతామని.. న్యాయపోరాటం చేస్తామని హరీష్‌రావు వెల్లడించారు.

# శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి
# "పంచలోహ నాగ పడిగ బహుకరణ"

-దేవాలయ అర్చకులకు అందజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించిన...
-గౌడిశాల సంధ్యారాణి - సురేందర్ దంపతులు...







తరంగాలు ప్రతినిధి:వర్ధన్నపేట:
వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారు అకెరు వాగు వద్ద 1986 లో స్వయంభుగా వెలసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి ఇల్లంద గ్రామానికి చెందిన కీర్తిశేషులు గౌడిశాల రామస్వామి కుమారులు స్థలం దానం చేశారు. శుక్రవారం గౌడిశాల సంధ్యారాణి - సురేందర్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి సుమారు 50 వేల విలువ చేసే నాగ పడిగ ను బహూకరించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యులు గౌడిశాల శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు నాగ పడిగ బహూకరించిన కుటుంబ సభ్యలను ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనములు అందజేశారు.దేవాలయ అభివృద్ధి కోసం నిత్యం వెన్నంటే ఉంటు సహకరిస్తున్న వారి కుటుంబానికి ఆలయ ఈ ఓ నాగేశ్వర్ రావు, ఇల్లంద గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడే ఎన్నికల
# నోటిఫికేషన్

(మొదటి తరువాయి)

ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఈసీ ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈ మీడియా సమావేశంలో లోక్ సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయనుంది. ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. వీటితో పాటు జమ్మూ కశ్మీర్ లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూ సిద్ధం చేస్తుంది. ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. గతంలో 2019 ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో నిర్వహించారు అధికారులు. ఇప్పుడు కూడా మునపటి విధానాన్నే ఫాలో అవుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# యడ్యూరప్పపై లైంగిక
## దాడి కేసు

(మొదటి తరువాయి)
సహాయం కోరుతూ తల్లి, కుమార్తె యడ్యూరప్ప వద్దకు వెళ్లినప్పుడు. ఆపై ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిసింది. బాధితురాలు గది నుంచి బయటకు రాగానే తన తల్లికి జరిగిన వేధింపుల గురించి చెప్పింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే, ఈ విషయం వెలుగులోకి రావడంతో, యడ్యూరప్ప కార్యాలయం కొన్ని పత్రాలను విడుదల చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన మహిళ ఇప్పటి వరకు వేర్వేరు వ్యక్తులపై 53 కేసులు పెట్టినట్లు తెలిసింది. అదే సమయంలో, 'నాపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని, అయితే దీని వెనుక ఏదైనా రాజకీయ ఉద్దేశ్యం ఉందని నేను ఇప్పుడే చెప్పలేను' అని యడియూరప్ప అన్నారు. ఈ విషయంపై యడ్యూరప్ప మాట్లాడుతూ.. నెల రోజుల క్రితం మా ఇంటికి ఒక తల్లీ, కూతురు వచ్చారని చెప్పారు. వారిని లోపలికి వెళ్లనివ్వలేదు. ఒకరోజు ఆమె కన్నీళ్లతో చూసి లోపలికి పిలిచి అడిగాను. తనకు చాలా అన్యాయం జరిగిందని చెప్పిందని అన్నారు. ఆ బాలిక తల్లి ఆరోగ్యం సరిగా లేదని తాను గ్రహించినట్లు, వారు నిజాలను వక్రీకరించారని యడ్యూరప్ప తెలిపారు. ఈ విషయంపై న్యాయపరంగా పోరాడుతామన్నారు.

## ఈడీ కేసులో ఢిల్లీ సీఎం
# కేజ్రీవాల్‌కు చుక్కెదురు

(మొదటి తరువాయి)
సమన్లకు కేజ్రీవాల్ స్పందించలేదు. వర్చువల్‌గా విచారణకు హాజరవుతానని ఇటీవల ఈడీకి కేజ్రీవాల్ తెలియజేశారు. దీనికి ఎలాంటి స్పందన రాలేదు. ఇదిలా ఉంటే సార్వత్రిక ఎన్నికల ముందు ఆప్‌ను వేధించడానికే ఈడీని అడ్డంపెట్టుకుని కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని ఆప్ నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. సీబీఐ ద్వారా కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్ర జరుగుతోందని ఇటీవల ఆప్ మంత్రులు కూడా విమర్శించారు.

## ఇడుపులపాయ వేదికగా
# నేడు అభ్యర్థుల జాబితా

(మొదటి తరువాయి)
రాష్ట్ర రాజకీయాల్ని వేడెక్కించబోతున్నాయి. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఉండగా.. అదే సమయంలో ఏపీలో మరో ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. అధికార వైఎస్సార్‌సీపీ మొత్తం 175 స్థానాలకు, లోక్‌సభ 25 స్థానాలకు ఒకేసారి అభ్యర్థుల్ని ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ నుంచి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభ్యర్థుల ప్రకటన చేయబోతున్నారు. గత ఎన్నికల సమయంలోనూ ఆయన ఇలాగే ప్రకటించారు. ఎన్నికల కోసం అభ్యర్థుల విషయంలో వైఎస్సార్‌సీపీ తొలి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. సామాజిక సమీకరణాలు, స్థానిక పరిస్థితుల ప్రభావం, అభ్యర్థుల గెలుపోటములపై నిర్వహించే సర్వేల ఆధారంగా.. ఇప్పటికే 70కి పైగా అసెంబ్లీ, 20కి పైగా పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల్ని ఖరారు చేసింది. మిగతా స్థానాల్లో కొన్నింట్లో సిట్టింగ్‌లకే అవకాశం కల్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారీగా మార్పులు లేకుండా ఇప్పటికే పూర్తిస్థాయి జాబితా సిద్ధమైనట్లు సమాచారం. రేపు అధికారిక ప్రకటన వెలువడుతుండడంతో ఇటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. అటు రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. మరోవైపు ప్రధాన ప్రతిపక్షం టీడీపీ మరోసారి పొత్తు రాజకీయాన్నే నమ్ముకుంది. జనసేన, బీజేపీలతో కూటమిగా ఈ ఎన్నికలకు చంద్రబాబు వెళ్తున్నారు. ఇప్పటికే సీట్ల పంపకంపై చర్చలు జరగ్గా.. అభ్యర్థుల్ని ప్రకటించడం కూటమిలో చిచ్చును రాజేస్తోంది. చాలా చోట్ల అసంతృప్తులు రాజీనామాలకు దిగుతున్నారు. ఆశావహులు, వాళ్ల వాళ్ల అనుచరులు.. పొత్తు అభ్యర్థికి సహకారం ఉండబోదని తెగేసి చెబుతున్నారు. ఇకపోతే ఇప్పటికే 12 లిస్టుల ద్వారా నియోజకవర్గాల ఇంఛార్జులను ప్రకటించిన సీఎం జగన్.. గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నాయని భావిస్తే నిర్మొహ మాటంగా పక్కనపెడుతున్నారు. అనేక చోట్ల అసంతృప్త గళాలు వినిపిస్తూనే ఉన్నాయి. దాదాపు ప్రతి రోజూ సీఎం జగన్ వివిధ నియోజకవర్గాల నేతలను సీఎంవోకు పిలిపించుకుని మాట్లాడుతూనే ఉన్నారు. ఇంఛార్జీలనే అభ్యర్థులుగా ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ.. వైఎస్ జగన్ మార్పుల కారణంగా బీఫామ్ వచ్చే వరకూ అభ్యర్థిత్వంపై క్లారిటీక లేదు. అభ్యర్థుల ప్రకటనలో 2019 విధానాన్నే అనుసరిస్తున్నారు. మార్చి 16వ తేదీన వైసీపీ ÷నైల్ జాబితా రిలీజ్ చేస్తారని తెలిసింది. మార్చి 16వ తేదీన వైఎస్ జగన్ వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయను సందర్శించనున్నారు. అక్కడే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద వైసీపీ తరుపున అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను జగన్ ప్రకటించ నున్నారు. అయితే 2019 శాసనసభ ఎన్నికల సమయంలోనూ ఇడుపులపాయ నుంచే వైఎస్ జగన్ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ఈ సారి కూడా అదే సెంటిమెంట్ ఫాలోకానున్నారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఉత్తరాంధ్ర నుంచి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. ప్రచార రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఈ నెల 18న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు జగన్. అదే రోజు విజయవాడ వెస్ట్, నెల్లూరు రూరల్‌లో జగన్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు సీఎం జగన్. ఇలా 2 లేక 3 బహిరంగ సభలు లేదా రోడ్ షోలు ఉండేలా షెడ్యూల్ రూపకల్పన చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ నేతలు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 77 అసెంబ్లీ 23 పార్లమెంట్ ఇంచార్జి లను మార్చిన సీఎం జగన్? ఈ పర్యటనల లోనే ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయనున్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటి అభ్యర్థుల్ని ప్రకటించింది. మరో పదహారు స్థానాలకు రేపోమాపో అభ్యర్థుల్ని ఖరారు చేయనున్నారు. బీజేపీకి కేటాయించిన స్థానాలపై ఆ పార్టీ కసరత్తు పూర్తి చేసింది. షెడ్యూల్ విడుదలవగానే.. ఢిల్లీలో ఆ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తుంది. పన్ కల్యాణ్ కూడా ఇప్పటికే పార్టీ నేతలకు.. అభ్యర్థులపై స్పష్టత ఇచ్చారు.

# మది ప్రజాప్రభుత్వం గడీల
# పాలన కాదు

(మొదటి తరువాయి)
బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. అదే రోజు ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. . దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామని అన్నారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్ధిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అమల్లోకి గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు పక్రియ చేపట్టినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులను తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్ధిదారుల ఎంపిక మొదలు పెట్టాం. గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. దీని కోసం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉందని అన్నారు. అందుకోసం కసరత్తు సాగుతందని మంత్రి అన్నారు. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా రేవంత్ సర్కారు చేపట్టిందని మంత్రి అన్నారు. మెగా డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలయ్యిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించాక పనులు సాఫీగా సాగుతున్నాయని చెప్పారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్తితులను ప్రజలకు వివరించామని అన్నారు. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. మేడిగడ్డ విషయంలో జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసాం. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా ప్రభుత్వం స్నేహపూరకంగానే నడుచు కుంటోందని చెప్పారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో సిఎం రేవంత్ పాల్గొన్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. తమపార్టీతో కలిసి నడిచేందుకు సిద్దమవుతు న్నారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. మున్ముందు ప్రజాసంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడతామని పొంగులేటి చెప్పారు. తమది ప్రజాప్రభుత్వమని, గడీల ప్రభుత్వం కాదన్నారు.

## 17 కిలోల గంజాయి
# స్వాధీనం చేసుకున్న పోలీసులు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రెడ్డిపురం క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీలో భాగంగా %ూ్రా39ఇూ%8986 అను వాహనము మీద వచ్చిన ఇద్దరు అనుమానితులను తనిఖీ చేయుటకు ఆపగా వారు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి చూడగా వారి వద్ద ఒక సంచి,ఒక బ్యాగ్ కలదు. అందులో చూడగా తొమ్మిది ప్యాకెట్లలో ఘాటైనా వాసన గల పదార్థం ఉండడంతో ఏమిటని ప్రశ్నించగా అది గంజాయి అని చెప్పడంతో వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో గంజాయి ని పంచణామ నిర్వహించడం జరిగింది.సుమారు 17కేజీల గంజాయి పోలీస్ లు స్వాదీనం చేసుకోవడమైనది ఇందులో నేరస్థుల వివరాలు తెలుసుకోనగా కేతిరి డేవిడ్,పొనకంటి రుత్విక్ అని తెలియజేయడం జరిగింది. ఈ గంజాయిని వారికి పెండ్యాల పవన్ తండ్రి కుమారస్వామి బస్వారాజ్ పల్లికి చెందిన వ్యక్తి ఇచ్చి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మితే సులభంగా డబ్బులు వస్తాయని చెప్పడంతో పవన్ దగ్గర గంజాయి తీసుకుని రాగ అది తెలిసిన పోలీస్ వారు రెడ్డీపురం సమీపంలో గంజాయి పట్టుకోవడం జరిగింది. పైన తెలిపిన ఇద్దరు నేరస్థులను ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో పంచనామా చేసి గంజాయి రెండు మొబైల్ ఫోన్స్ ఒక బైక్ స్వాదీనం చేసుకోవడమైనది.పై నిందితుల మీద ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదుచేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ విషయమై హన్మకొండ ఏ సీ పీ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో వరంగల్ సీ పీ అంబర్ కిషోర్ ఝా సూచనల మేరకు రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా వరంగల్ పోలీస్ వారు పనిచేస్తున్నారని నేరస్థులు ఎంతటి వారైన చట్టం దృష్టి నుండి తప్పించుకోలేరని గంజాయి అమ్మడం కొనడం సరఫరా చేయడం స్వాదినంలో ఉంచుకోవడం ఏ విదంగా ఉంచుకున్న అది నేరంగా పరిగనిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ సి పి దేవేందర్ రెడ్డి తో పాటు కే యూ ఇన్స్పెక్టర్ సంజీవ్,ఎస్సైలు సురేష్,రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టుబడిన నేరస్థుల వివరాలు కేతిరి డేవిడ్ ఏటూరునాగారం,పొనగంటి రుత్విక్ నెక్కొండ,పరారిలో ఉన్న నిందితుడు పెండ్యాల పవన్ తండ్రి కుమారస్వామి భూపాలపల్లి నివాసి పట్టుబడిన గంజయి సుమారు 17కేజీలు దాని విలువ 2,53,000/- రూపాయలు ఉంటుంది అని తెలిపారు

ఎడిటర్: రచ్చం నాగరాజా · జాతీయ దిన పత్రిక తరంగాలు · RNI . TELTEL / 2022 / 83463 · Tharangalu Daily News Paper · ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# తుపాకుల గూడెంలో వైద్య,ఆరోగ్య శిబిరం

**– ప్రజలకు అవగాహన కల్పించిన డాక్టర్ గిరి...**




తరంగాలు/కన్నాయిగూడెం: వైద్యాధికారి డాక్టర్ గిరి ఆధ్వర్యంలో కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో కన్నాయిగూడెం పరిధిలోని తుపాకుల గూడెంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిభిరం లో తుపాకులగూడెం, వెంకట్రావుపల్లి ,గుట్టబోరు గ్రామాలకు చెందిన సుమారు 76 మందికి పరీక్షలు నిర్వహించి,చికిత్స అందించడం జరిగిందని డాక్టర్ గిరి తెలిపారు. అదేవిధంగా 11 మంది జ్వర పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. వారెవరికి మలేరియా లేదు.ఒళ్ళు, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు మొదలగు 16 మంది రోగుల నుండి బ్లడ్ శాంపిల్స్ సేకరిం ములుగులోని తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రానికి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలకు వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డా . గిరి అవగాహన కల్పించారు. వేసవి కాలంలో నీరు ఎక్కువగా త్రాగాలని, మద్యపానము సేవించకూడదని ఆహార పదార్థాలు ఎప్పటికప్పటి వి తీసుకోవాలని నిలువ చేసిన ఆహార పదార్థాలను తీసుకోకూడదని తెలిపారు.తలపై టోపీ ధరించాలని తెలిపారు.ఆరోగ్య సమస్యలు ఏవైనా ఎదురైతే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ ,ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఆశాలు తులసి, రజిని, కుమారి,తదితరులు పాల్గొన్నారు.



# గీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**– మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్...**

తరంగాలు/నర్సంపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్థుల సంక్షేమం కోసం గీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 16 కులాలకు కార్పొరేషన్ లు, సొసైటీలను ఏర్పాటు చేసిందన్నారు. గౌడ సామాజిక వర్గానికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్లడానికి గీత కార్పొరేషన్ ఏర్పాటు వల్ల సాధ్యమౌతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గౌడ కులస్థులకు మోసం చేసినట్లు గానే ప్రస్తుత తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిపెస్టోలో ప్రకటించిన విదంగా హామీలు అమలు చేయాలన్నారు. జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ అమలుచేయక పోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి, చైర్మన్ ను నియమించి,5 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, నాతి శోభన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి: డివిజన్ లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించి,అభివృద్ధి పథకం లో తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ 49 వ డివిజన్ లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రగతి నగర్ కాలనీ, నాగేంద్ర నగర్లో పర్యటించి డివిజన్ లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్ కాలనిలో 20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు సి సి రోడ్డు , డ్రైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అక్కడ స్థానికులు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే నాయిని త్వరలోనే ఇళ్ల పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రారంభమైందని, ప్రజల అభ్యున్నంతికి సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమే ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మా రెడ్డి, రాజమల్లా రెడ్డి, మాజీ కార్పొరే టర్ ఏ. నాగరాజు, కట్ట రఘుపాల్ రెడ్డి, వంగాల తిరుపతి రెడ్డి, రావుల శ్రీనివాస్ రెడ్డి, నాగపురి కారం, బోనాల సత్యం, సయ్యద్, వి. అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన...

**-కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు...**



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 1వ డివిజన్ పలివెల్పుల గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టిన సి.సి రోడ్లుకు పనులకు,పెగడపల్లి గ్రామంలో 10లక్షల రూపాయలతో చేపట్టిన సి.సి రోడ్డు పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు .అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ అరుణకుమారి , 1వ డివిజన్ చిర్ర నరేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, రైతు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 22 నుంచి ఎన్. హెచ్.ఎం. ఉద్యోగుల సమ్మె బాట




తరంగాలు ప్రతినిధి: వరంగల్: నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ (ఎన్హెచ్ఎం)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ (ఏఐటియుసి) ఉద్యోగుల ఆధ్వర్యంలో కోటీలోని డి.హెచ్.కార్యాలయం ముందు నిరసన తెలిపి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్.హెచ్.ఎం.రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కిందిస్థాయి ఉద్యోగులు అయినటువంటి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ కార్మికులకు రావలసిన 7 నెలల పి.ఆర్.సీ ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల 1వ తేదీన కాంట్రాక్టు ఉద్యోగులందరికీ జీతాలు చెల్లించాలని లేదంటే ఎన్ హెచ్ ఎం విధులు బహిష్కరిస్తామని, 22 మార్చి 2024 నుంచి తెలంగాణలో ఎన్. హెచ్.ఎం. ఉద్యోగులు నో వర్క్ నో పే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు.గతంలో విడుదల చేసినటువంటి 510,730 జీవోలలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని రాబోయే పి ఆర్ సి లో కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డైరెక్టర్ ఆఫీసు లో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెకండ్ ఏ. ఎన్.ఎం.లు యూనియన్ రాష్ట్ర ట్రెజరర్ జై పద్మ, రాష్ట్ర నాయకులు జయమ్మ , సునీత, స్వాతి , ఎన్.హెచ్.ఎం. ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ సుమన్, నరసింహా మరియు తదితరులు పాల్గొన్నారు.



# 62వ డివిజన్ మహిళ అధ్యక్షురాలిగా కుమ్మరి నీలక్క

**-నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షురాలు బంక సరళ,కార్పొరేటర్ జక్కుల రమరవీందర్ యాదవ్...**



తరంగాలు ప్రతినిధి/కాజీపేట : కాజీపేట పట్టణం 62వ డివిజన్ మహిళ అధ్యక్షురాలిగా కుమ్మరి నీలక్క ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ 62వ డివిజన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన నీలక్కకు హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమరవీందర్ యాదవ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీ తో గెలిపించడం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి మొగిలి, ప్రసన్నలత, లక్ష్మి, కోమల, స్రవంతి, కవిత, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**-పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గాభవాని**



పినపాక/తరంగాలు గ్రామాల్లో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిరపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ దుర్గా భవాని కోరారు. శుక్రవారం ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలో గల ఎర్రగుంట వలస ఆదివాసి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఎమ్ఎల్ హెచ్పి రామరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ వలస ఆదివాసి గ్రామాలతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అలాగే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వేసవిలో బయటికి వెళ్లేటప్పుడు వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి అని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో నాటు మందులు వాడకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్ అందించడం అభినందనీయం

**-గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పల్లె ఆగమల్లు**

తరంగాలు న్యూస్ తొర్రూరు... తొర్రూరు మండలంలోని కంటాయపాలెం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున వారికి గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగదారి యాకంభ్రం ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి పరీక్ష ప్యాడ్స్ మరియు పరీక్షకు కావలసిన స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగదారి యాకాంబరం మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు అలాగే తల్లిదండ్రులకు మరియు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అని అన్నారు. మీరు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి స్థిరపడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తండ ప్రభాకర్, స్కూల్ చైర్మన్ బొమ్మకంటి కవిత, పేరబోయిన విజయ, మందపూరి చంద్రమోగిలి, పేర బోయిన యాకంభ్రం,పానుగంటి మధుకర్ రెడ్డి , పస్తం కృష్ణ, ఎండీ షరీఫ్ , బోర శ్రీకాంత్, చిలుక సుదీప్,నాళ్ళ వెంకటేష్, నాళ్ళ సురేష్ , వజ్జకేశవుల ప్రకాష్ , పేరబోయిన రవి, చుక్కల దిలీప్ , జంగ రమేష్ , మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క.



**తరంగాలు ప్రతినిధి/అదిలాబాద్ :**
సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఆద్వర్యం లో గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన గిరిజన క్యాంటీన్ ను శుక్రవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ , ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్థానిక గిరిజన భవన్ లో గిరిజన క్యాంటీన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్లేట్ మీల్స్ 5 రూపాయలు, మధ్యాహ్నం 12.00 గంటల నుండి 2.00 గంటల వరకు ఉంటుందని అన్నారు. క్యాంటీన్ ఏర్పాటు చేయడం వలన నలుగురు కొలాం గిరిజనులకు ఉపాధి లభించిందని ఆన్నారు. శాశ్వత షెడ్డు కొరకు టెండర్ ఖరారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో. అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా, ఎమ్మెల్యే వేడ్ బోజ్జూ, తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-: జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**




**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశపు హాలులో ధరణి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మీసేవ ధ్రువీకరణ పత్రాలు, సీతమ్మ సాగర్, ఇసుక రీచ్ లు, అటవీ భూములు తదితర అంశాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై రెవెన్యూ,అటవీ,సర్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరణి ఫిర్యాదు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని కూలంకషంగా పరిశీలించిన తదుపరి మాత్రమే సిఫారసు చేయాలని చెప్పారు. రానున్న ఏడు రోజుల్లో పెండింగ్ లో ఉన్న ధరణి ఫిర్యాదులన్నిటిని క్లియర్ చేయాలని చెప్పారు. దరఖాస్తు తిరస్కరణకు గురైన పక్షంలో అందుకు గల కారణాలను చెక్ లిస్టులో నమోదు చేయాలని చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డాక్యుమెంట్ పర్ఫెక్ట్ గా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని చెప్పారు. పార్టిషన్ ఫైలు తనిఖీ చేస్తామని పొరపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఫిర్యాదు నిర్దేశించిన సమయంలో గా పరిష్కరించాలని చెప్పారు. ప్రతి రెవెన్యూ కార్యాలయంలో ధరణి అప్లికేషన్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని ప్రతి అప్లికేషన్ ఇన్ మరియు అవుట్ తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, మీసేవ పెండింగ్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల్లోని తాసిల్దారులు ఆర్డీవోలు తమ పరిధిలోని దరఖాస్తులన్నీ పది రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికై దూర ప్రాంతాల నుండి ప్రజావాణి కి వస్తున్నారని మీ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు ఇంత దూరం రావాల్సిన అవసరం ఉండదని చెప్పారు. జిల్లాలో కొన్ని మండలాల్లో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్నాయని ఎందుకు ఎన్ని పెండింగ్ ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు సోమవారం కల్లా అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు ప్రాజెక్టులకు అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ల్యాండ్ బ్యాంక్ కు ఇచ్చిన భూముల్లో ఆక్రమణ లకు గురైతే సర్వే నెంబర్లతో సహా నివేదికలు అందజేయాలని చెప్పారు. కోర్టు కేసులకు జాప్యం చేయక సకాలంలో కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను రెండు రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు.ఈనెల 18వ తారీకు నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు అన్నిటిని ఏర్పాటు చేయాలని చెప్పారు.డిస్టిక్ లెవెల్ సాండ్ కమిటీ ద్వారా ఇప్పటివరకు 9 ఇసుక రీచ్లకు అనుమతి ఇవ్వడం జరిగిందని రానున్న రెండు రోజుల్లో ఇంకో రెండు ఇసుక రీచ్లకు అనుమతి మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇసుక కావలసినవారు మన ఇసుక వాహనం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని చెప్పారు. వినియోగదారుని ఫోన్ నెంబర్ ఓటిపి ద్వారా బుకింగ్ జరుగుతుందని, ఆన్లైన్ పేమెంట్ తదుపరి వినియోగదారుడు కి బుకింగ్ కి సంబంధించిన మెసేజ్ ఫోన్ కి వస్తుందని తమ యొక్క బుకింగ్ ట్రాకింగ్ చేసుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇసుకరీచుల్లో ఉదయం నుండి సాయంత్రం 6:00 వరకు మాత్రమే లోడింగ్ అనుమతి ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఈ స్కరీచుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇసుక సంబంధించిన ఫిర్యాదులు మరియు సందేహాలను నివృత్తి కొరకు 08744 241950 హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారానికై అటవీ, రెవెన్యూ మరియు సర్వే జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారి సంతకాలతో కూడిన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పోడు పట్టాలు ఉన్నవారు తప్ప కొత్తగా పోడు వ్యవసాయం కోసం చెట్లను ఎవరు కొట్టకూడదని అలా చెట్లను నరికిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు గిరిజనులకు పోడు వ్యవసాయం మీద అవగాహన కల్పించాలని కొత్తగా పోడు ఎవరు కొట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, ఆర్డీవోలు మధు, దామోదర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఏవో గన్య మరియు అన్ని మండలాలు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా ను “అగ్రగామిగా నిలపాలి”

**-అధికారులందరూ టీముగా సమన్వయంతో పని చేయాలి...**
**-అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలు సందర్శించాలి...**
**- గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి...**
**-యువత గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి...**
**-మంత్రి సీతక్క**








**తరంగాలు ప్రతినిధి:**
అదిలాబాద్:ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ను వెనుకబడిన జిల్లా అనే పేరు ను రూపుమాపి అగ్రగామి జిల్లా గా తీర్చిదిద్దాలని, దాని కోసం అధికారులందరూ టీముగా సమన్వయంతో పని చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఇంఛార్జి మంత్రి సీతక్క ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కలెక్టర్లు,అదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా, నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, మంచిర్యాల కలెక్టర్ సంతోష్, ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దొత్రే, , నాలుగు జిల్లాల ఎస్పి లు, అదనపు కలెక్టర్ లు, అటవీ శాఖ అధికారులతో కలసి జిల్లా అధికారులతో జిల్లా అభివృద్ధి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ నాలుగు జిల్లాల ఉన్నతాధికారులు కలసి కట్టుగా పనిచేసి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ను అగ్రగామిగా నిలపాలని, అందుకు తన సహాయ సహకారాలు అందుస్తానని ఆన్నారు. ముఖ్యంగా నీటి సమస్య ఎక్కువగా ఉందని వేసవిలో తగు జాగ్రత్తలు పాటించి నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు ఆన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవిలో వచ్చే వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ డబ్ల్యూ ఎస్, డిఆర్డిఏ, ట్రాన్స్కో, ఆర్ అండ్ బి, డి డబ్ల్యు ఓ,శాఖల అభివృద్ధి పనుల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదిలాబాద్ ఉమ్మడి జిల్లా పచ్చదనం తో కళకళలాడాలని పేర్కొన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదు

**- ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోయిన ఎల్సీలు ఇవ్వడం లేదు**
**- విద్యుత్ శాఖ తీరుపై మండిపడ్డ సహకార సంఘ చైర్మన్ రవిశేఖర్ వర్మ**



**పినపాక/తరంగాలు** రైతులు ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయి విద్యుత్ శాఖ అధికారులను ఎల్సి ఇవ్వాలని వేడుకున్న ఎల్సి ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ మండిపడ్డారు. శుక్రవారం ఆయన జానంపేట లో మాట్లాడారు. జానంపేటలో రైతు పొలాల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ఫీజు పోయి ఎల్ సి కావాలని రైతులు అడిగితే సాయంత్రం వరకు ఎల్సి ఇవ్వమని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. ఇలా చేస్తే రైతులు పంట ఎండిపోయే అవకాశం ఉందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు అర్థం చేసుకొని రైతుల బాధ తీర్చాలి కానీ రైతుల కష్టానికి కన్నీటికి కారణం కావద్దన్నారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద ప్రమాదం జరిగిన ఇలాగే చేస్తారా అంటూ ప్రశ్నించారు. విద్యుత్ సమస్య వచ్చిన ప్రాంతానికి అధికారులు వచ్చి పరిశీలన చేసి అనంతరం ఎల్సి ఇవ్వాలని కోరారు. రైతులు ఇలాంటి తీరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## మాన్య వార్ కాన్షిరాం జయంతి కరపత్రలను ఆవిష్కరించిన

**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ....**
**- మాన్య వార్ కాన్షిరాం 90వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు.**




**తరంగాలు /ఖమ్మం టౌన్ :** బీఎస్పీ పార్టీ వ్యవసాత్తపకులు మాన్య వార్ కాన్షిరాం జయంతి ని పూరస్కరించుకొని మహనీయుల జయంతి కరపత్రలను విద్యార్థుల సమక్షంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యనారాయణ ఆవిస్కరించారు. మహనీయుల జయంతులను ఈ నెల 15నుండి ఏప్రిల్ 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలని బహుజనులకి పిలుపు నిచ్చారు. అంబేద్కర్ యూవజన సంఘం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మండల గ్రామా లలోనూ పెద్ద ఎత్తున నిర్వహించాలాని తెలిపారు.రాష్ట్ర మంతటా పర్యటించి అన్ని జిల్లా మండల కేంద్ర లలో కరపత్రలను ఆవిష్కరించి రాబోయే రోజులలో పూలే అంబేద్కర్ ల జయంతులను గడప గడపకు తీసుకోని పోవాలని వారు తెలిపారు. విద్యార్థులు ఉద్యోగులు నీరంతరం పూలే అంబెడ్కర్ కాన్షిరాం ల చరిత్రను ప్రచారంలో వుంచాలని అప్పుడే నూటికి తొంబై శాంతం జనాభా ఉన్న వారికీ నాయ్యం జరుగుతుందని దమళ్ళ తెలిపారు.

## కాంగ్రెస్ పథకాలే మహిళలకు శ్రీరామ రక్ష

**-ప్రభుత్వాన్ని విమర్శించడం అంటే మనల్ని మనం అవమానించు కోవడమే.**
**-పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**




**పినపాక/తరంగాలు**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలోని మహిళలకు, పేద ప్రజలకు శ్రీరామ రక్ష అని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన పినపాక మండలంలో పర్యటనలో భాగంగా ఏడూళ్ల బయ్యారం, మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరినీ పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకు మేలు జరిగే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు. మహిళలు బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుందని, తద్వారా సమాజం, రాష్ట్రం బాగుంటుందని నమ్మి రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఇంత చేస్తున్న ముఖ్యమంత్రి ని, ప్రభుత్వాన్ని అభినందించకపోయినా ఫర్వాలేదు గానీ, పనీపాట లేని పది మంది పోగై ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. మహిళలకు అన్నివిధాలా అండగా ఉన్న ఈ ప్రభుత్వాన్ని విమర్శించడం అంటే మనల్ని మనం అవమానించుకోవడమే అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు నాలుగు అమలు చేశామన్నారు. మహిళ పేరుతోనే ఇళ్ళు రాబోతున్నాయని గత ప్రభుత్వంలో మాదిరిగా ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేదని, ఎవరి సిఫార్సులు అవసరం లేదన్నారు. భారతదేశంలో మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్న రాష్ట్రాల్లో కూడా మహిళలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మహిళలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారన్నారు. జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలుపవచ్చని, మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటామన్నారు. తనను కలవడానికి ఎటువంటి పైరవీలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, యువజన కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అర్జున్, తాసిల్దార్ సూర్యనారాయణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మాజీ సర్పంచులు, సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి కి ఘనంగా సన్మానం






**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** మహిళా సంక్షేమ మండలి సమావేశము లో శాంభవి మహిళ సంక్షేమ మండలి అధ్యక్షురాలు మాడిశెట్టి కవిత, ఉపాధ్యక్షురాలు భకిరమాదేవి, ప్రధాన కార్యదర్శి అమరావతి, శంకేశీ.రాధికా, సంక్షేమ మండల సభ్యులు తదితరులు శుక్రవారం రోజన మహిళా స్వశక్తి భవనంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని పెట్టిన ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం, వారికందరికి అందించడం జరిగినదని, ముఖ్య అతిథులకు శాలువాలతో సత్కరించడం జరిగిందని వారు తెలిపారు, ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ కేడలపద్మ, ముఖ్య అతిధిగా సోషల్ మీడియా వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సోమ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు ఇటుకల అశోక్, దామర కొండ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కానుగంటి పద్మావతి, చిట్ల హేమలత బజ్జూరి నిర్మల, బజ్జూరి రమా,అడప లలిత, భకికల్పన .స్వరూప,లావణ్య మమత, ఆర్పీలు, ఓబీలు, సంక్షేమ మండల సభ్యులు అందరూ కూడా విధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగినదని వారు తెలిపారు.

## సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి

**-కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**



**తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్మకొండ అంబెద్కర్ భవన్ లో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు 3 కోట్ల 60 లక్షల రూపాయల చెక్కులను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేదలకు వరం అని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. రాష్ట్రంలో అమలు చేసిన చేస్తున్న ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు, ప్రజల్లో మంచి ఆదరణ లభించిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ తహసీల్దార్ విజయ్ కుమార్, కాజిపేట తహసీల్దారు భావుసింగ్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, మామిండ్ల రాజయ్య యాదవ్, మానస రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి..**



**తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి:**
రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని ,అంబెద్కర్ ఆశయసాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫ్ఫర్గఢ్ మండలం రఘునాథపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్నీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషమన్నారు సమాజం లో దళిత జాతి తలెత్తుకొని తిరుగుతున్నారంటే అది అంబెద్కర్ కృషి వల్లనేనని, భారతదేశ ప్రజాలయొక్క సామాజిక, ఆర్థిక ,రాజకీయ స్థితి గతులను తీసుకొని రాజ్యాంగం ద్వారా న్యాయం జరగాలని ఆలోచించి ఒక బ్రహ్మండమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డా,,బాబా సాహెబ్ అంబెద్కర్ అని కొనియాడారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీహరిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,అంబెద్కర్ సంఘ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న

## సమ్మి గౌడ్,ఎమ్మార్వో దామోదర్

- -10/10 మార్కులు సాధించిన ప్రతీ విద్యార్థి కి 5116/- నగదు ప్రోత్సహకం -సమ్మిగౌడ్ ఫౌండేషన్
- -మండలం లోని అన్నీ ప్రభుత్వ కళాశాలల,పాఠశాలల లో గల 850 మంది విద్యార్థులకు ప్యాడ్ లు,రాత పరీక్ష సామగ్రి పంపిణీ - సమ్మిగౌడ్ ఫౌండేషన్
- -యువ తరానికి ఆదర్శం సమ్మిగౌడ్ - మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి
- -గొప్ప మనసుతో సాయం అందిస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: మాజీ వైస్ ఎంపీపీ అనంత రాములు
- -కష్టం ఏదైనా బాధ ఏదైనా ప్రేమతో పలకరించేవాడే చిలువేరు సమ్మయ్య గౌడ్: మాజీ వార్డు సభ్యులు గండి శ్రీనివాస్
- -ప్రతీ విద్యార్థి గొప్ప ఆలోచనలతో ముందుకెళ్లాలి:ఎస్ జి ఎఫ్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య
- -పేద విద్యార్థులకు నేనున్నానని భరోసా కల్పిస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి చిలువేరు సమ్మయ్య గౌడ్:పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందారు నరేందర్





**తరంగాలు/కేసముద్రం/**
సమాజమే దేవాలయము ప్రజలే నా దేవుళ్ళు అనే లక్ష్యంతో ముందుకు సాగుతూ సేవాగుణం కలిగి పేదలకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా నిరుపేద విద్యార్థులకు కూడా తన వంతు సహాయాన్ని అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు మంచి మేధా సంపత్తితో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సేవా కార్యక్రమాలు చేస్తున్నారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.మండల కేంద్రంలోని కల్వల పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించిన సమావేశ కార్యక్రమం లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని ఎంచుకొని ఆ ఆ లక్షయాన్నిషేదించి గమ్యాన్ని చేరుకోవాలని గొప్పగా ఆలోచించి జీవితంలో ఉన్నత స్థానంలో నిలువాలని తన తర్వాత వచ్చే విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. అదేవిధంగా నెల్సన్ మండేలా చెప్పినట్టు ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అని అన్నారు.అంతేగాక చదువు చేదుగా ఉంటుంది కానీ ఇచ్చే ఫలితాలు తీయగా ఉంటాయని అంటూ ఎడ్యుకేషన్ అనేది ఒక పవర్ఫుల్ వెపన్ అని దాని ద్వారా ప్రపంచాన్ని జయించవచ్చు అని సూచిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి10/10 గ్రేడు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేసముద్రం మండల తహసిల్దార్ తాళ్లూరి దామోదర్ మాట్లాడుతూ సమ్మి గౌడ్ సేవా గుణం కలిగి ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ మండల కేంద్రంలోని పాఠశాలలకు కళాశాలలకు 800ల కు పైగా పేద విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం గర్వించదగ్గ విషయమని ఫౌండేషన్ ద్వారా సమాజానికి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.అదేవిధంగా మండల నోడల్ ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షా విధానంపై పలు సూచనలు చేసి అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఒక గొప్ప లక్ష్యంతో ముందుకెళుతుందని, ఇలాంటి వ్యక్తి ప్రజలకు అవసరమని,తను కోట్లకు అధిపతి కాదని, కష్టపడి సంపాదించిన దాంట్లో పేద ప్రజలకు అదేవిధంగా పేద విద్యార్థులకు సహాయం రూపంలో సదుద్దేశంతో కొంత సహాయాన్ని అందజేస్తున్నారని,ఏమి ఆశించకుండా సమాజ సేవ చేయడం ఉన్నతమైన వ్యక్తి లక్షణమని వయసులో చిన్నవాడైన గొప్ప మనసున్న వ్యక్తి అని ఇలాంటి వాడు అందరికీ అవసరమని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందారు నరేందర్ మాట్లాడుతూ సేవా గుణంతో ముందుకు వెళుతూ ఎలాంటి దరఖాస్తులు లేకుండా పేద కుటుంబాలకు అలాగే మరణించిన వారికి సహాయాన్ని అందిస్తూ సమస్య అంటే చాలు ఆపద్బాంధవుడిలా అక్కడ ప్రత్యక్షమై రాజకీయ నాయకులు చేయలేని సేవలను కూడా అందిస్తున్న వ్యక్తి అని అలాంటివారు ఈరోజు మన పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేయడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరిచారు. అదేవిధంగా మాజీ వైస్ ఎంపీపీ అనంతరాములు మాట్లాడుతూ మా గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కి సంబంధించిన ఇలాంటి వసతులు కల్పిస్తున్న ఫౌండేషన్ దినదిన అభివృద్ధి చెందాలని కోరుకుంటూ వారు కూడా అందించిన ఈ సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అదేవిధంగా మాజీ వార్డు సభ్యులు గండి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులంతా ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటూ సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు మండల కేంద్రంలోని ప్రతి ఊరిలో ప్రతి గడుపాను తట్టే విధంగా అందుతున్నాయని అదేవిధంగా మా గ్రామంలో కూడా ఎవరు చనిపోయిన స్పందించి సహాయాన్ని అందజేస్తున్నారని మా గ్రామం నుండి వారికి ఎల్లవేళలా ఏ విధమైన సహాయాన్ని అందించడానికి మేము ముందుంటామని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ,నిండు నూరేళ్ల ఆ దేవుడు ఆశీస్సులు వారికి ఉండాలని ఉంటాయని కోరుకుంటున్నామన్నారు. అనంతరం ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహకరంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఎల్ల వేళలా అందుబాటులో ఉంటుందని,పేదరికంలో ఉన్న పేదలు కానీ,పేద విద్యార్థులకు కానీ ఫౌండేషన్ ను సంప్రదించినట్లయితే వారి యొక్క బంగారు భవిష్యత్తుకు ఆర్థిక సహాయం చేస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సమ్మి గౌడ్ 10/10 గ్రేడు సాధించిన విద్యార్థులకు 5,116 రూ లు ప్రోత్సాహక బహుమతిగా అందిస్తానని చెప్పడం గమనార్హం అని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,రాత పరీక్షకు సంబంధించిన సామగ్రి కిట్టును,ముఖ్య అతిథుల సమక్షంలో ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిట్ల రవి, ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, సంపత్ కొండేటి కళాధర్, వీరేందర్,రాజా, మాజీ ఉపసర్పంచ్ పెదగాని రవి,వార్డు సభ్యులు, కొంతం సూర్యనారాయణ, గంటా బాలకృష్ణారెడ్డి, గంట దామోదర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, దినేష్ గౌడ్, రాజు యాదవ్, చంద్రం గౌడ్, వల్లాల యాకన్న, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య, ఎం. యాకాంబ్రం,రోజా రాణి,రత్నమాల,జ్యోతి, సదానందం,బాల షో రెడ్డి,నాగేందర్,గ్రామ పెద్దలు,అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు విద్యార్థులు పాల్గొన్నారు.

---

## సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అరుదైన చికిత్స


**-ప్రముఖ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమన్యం**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ జిల్లాకు చెందిన అంజి రెడ్డి పాయిజన్ తీసుకున్న తర్వాత కాంప్లెక్స్ ట్రాచల్ స్టెనోసిస్ సెకండరీ నిర్వహణ కోసం సోమాజిగూడ యశోద హాస్పిటల్లోని డాక్టర్ విశ్వేశ్వరన్ దగ్గర సంప్రదించారు.అతనికి చాలా కాలం నుంచి అనేక కేంద్రాల్లో చికిత్స అందించినా ప్రయోజనం లేకుండా పోయింది.డాక్టర్ విశ్వేశ్వరన్ సంరక్షణలో అంజి రెడ్డి కి కఠినమైన బ్రోంకోస్కోపీతో పాటు బెలూన్ బ్రోంకోప్లాస్టీతో సంక్లిష్టమైన వాయుమార్గాన్ని పునర్వినియోగపరచడం జరిగింది. యశోద హాస్పిటల్స్ వచ్చిన తరువాత ట్రాకియోస్టోమీ నుండి పూర్తిగా తొలగించబడ్డాడు. తర్వాత తన రోజువారీ కార్యకలాపాలన్నీ చేస్తుకోగలుగుతున్నారు.సోమాజిగూడలోని యశోద హాస్పిటల్లో ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ విభాగం అధునాతన విధానాలతో కూడిన అధునాతన ప్రక్రియలను చేస్తున్నామని డాక్టర్ వివరించారు. ది స్టేట్ ఆఫ్ ఆర్ట్ బ్రోంకోస్కోపీ, థొరోకోస్కోపీ ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, ఎయిర్వే స్టెంటింగ్ లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రహ్మణ్యం,యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ నుండి న్యూ ఢిల్లీలోని ప్రతిష్టాత్మక సఫ్దర్జంగ్ హాస్పిటల్ నుండి డి ఎం పల్మోనాల్జీ మరియు క్రిటికల్ కేర్ విభాగంలో బంగారు పతకాన్ని పొందారు. ఆధునిక ఇంటర్వెన్షనల్ పల్మనరీ ప్రక్రియల కోసం మలేషియాలో శిక్షణ పొందాడు.అనేక జాతీయ మరియు అంతర్జాతీయ పల్మో సమావేశాలలో తరచుగా ఆహ్వానించబడే అధ్యాపకుడు.అదనంగా యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ అధునాతన ఊపిరితిత్తుల క్యాన్సర్లు మరియు ఊపిరితిత్తుల మార్పిడి సేవలకు నిర్వహణను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైన్లో దొరికిన మనీ పర్స్ విలువైన వస్తువులను బాధితులకు అందజేసిన సోల్తి కిరణ్ గౌడ్

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



కాకతీయ యూనివర్సిటీ లో వ్యాయమ అధ్యాపకునిగా పనిచేస్తున్న సోల్తి కిరణ్ గౌడ్ అన్నమలై యూనివర్సిటీలో తన పని నిమిత్తం వెళ్లిన సోల్తి కిరణ్ గౌడ్ తిరిగి వరంగల్ వస్తున్న క్రమంలో చెన్నైలో ట్రైన్ లో దొరికిన మనీ పర్స్ అందులోని విలువైన ఏటీఎం కార్డు హెల్త్ కార్డు ఎంప్లాయిమెంట్ కార్డ్ ఆధార్ కార్డ్ పాన్ కార్డ్ ఓటర్ ఐడి కార్డ్ వివిధ రకాలైనటువంటి కార్డ్స్ ముఖ్య సమాచారంకు సంబంధించినవి పర్సు,వస్తువులు ట్రైన్ లో దొరకగా అందులో లభించిన ఫోన్ నెంబర్స్ అడ్రస్ ఆధారంగా వారికి కాల్ చేసి వారిని ఆర్.సబిత వయస్సు 70 సంవత్సరాలు తంజావూరు గా నిర్ధారించుకొని బాధితులకు వారి యొక్క మనీ పర్స్ వస్తువులను పోస్ట్ ద్వారా వారికి అందజేయడం జరిగింది అందుకు బాధితులు సోల్తి కిరణ్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**-వందకు వందశాతం రిజల్ట్ సాధించాలి**
**- ప్రభుత్వ పాఠశాలన్నీ ప్రైవేట్ పాఠశాలకు ఆదర్శం కావాలి**



**తరంగాలు/ సిరోలు**
సిరోలు మండలం కాంపల్లి గ్రామంలో జెడ్పీఎస్-ఎస్ పాఠశాలలో గౌరవనీయులు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారి ఆదేశాల మేరకు వారి యొక్క స్ఫూర్తితో సిరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి గారి చేతుల మీదగా పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంద్రతి సత్యం డోర్నకల్ నియోజకవర్గం విభజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇస్లావత్ సుధాకర్,మండల యూత్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి మండల నాయకులు తదితరు పాల్గొన్నారు.


తరంగాలు Tharangalu Daily News Paper RNI: TELTEL/2022/83463




## నిజాం అరాచకాలకు అద్దం పట్టిన రజాకార్ చిత్రం

1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చింది, కానీ హైదరాబాద్‌కి మాత్రం స్వాతంత్య్రం రాలేదు. హైదరాబాద్‌తో పాటు మిగతా తెలంగాణ ప్రాంతం నిజాంల పాలనలో వుండింది. ఖాసిం రజ్వీ నిజాం పాలనలో రజాకార్ సైన్యాన్ని ఏర్పాటు చేసి, హిందూ ప్రజలపై దాడులు చేయడమే కాకుండా.. హైదరాబాద్‌ని భారతదేశంలో విలీనం కాకుండా అడ్డుకున్నాడు. నిజాం పాలనకు, రజాకార్ సైన్యానికి తెలంగాణ ప్రజలు ఎదురొడ్డి చేసిన పోరాటమే 'తెలంగాణ విముక్తి పోరాటం'. ఖాసిం రజ్వీ స్థాపించిన రజాకార్ సైన్యం ప్రజలపై ఎటువంటి ఘాతుకాలకు పాల్పడింది, దానికి ప్రజలు ఎలా ఎదురుతిరిగారు, అప్పటి భారత ప్రభుత్వం ఎలా స్పందించింది? అనే నేపథ్యంలో తీసిన సినిమా ఇది. యాట సత్యనారాయణ దర్శకుడు, గూడూరు నారాయణ రెడ్డి నిర్మాత. చరిత్ర ఆధారంగా తీసిన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ హోం మంత్రిగా దేశంలోని సంస్థానాలను, రాజ్యాలను భారతదేశంలో విలీనం చేయడానికి ప్రయత్నం చేస్తారు. కానీ హైదరాబాద్ రాజు నిజాం మాత్రం ఒప్పుకోకుండా స్వంతత్రంగా వ్యవహరించాలని అనుకుంటాడు. ఖాసిం రజ్వీ అతని ప్రైవేట్ ఆర్మీ అయిన రజాకార్ సైన్యంతో, అప్పటి నిజాం ప్రధాని లాయక్ అలీ ఖాన్ తో హైదరాబాద్‌ను పాకిస్తాన్ దేశం సహాయంతో తుర్కిస్తాన్‌గా మార్చడానికి ఒక కుట్ర పన్నుతాడు. అందుకు తమ రాజ్యంలోని హిందూ ప్రజలని హింసించి, వారిపై అనేకరకాలైన దాడులు చేస్తూ, వాళ్ళని మతం మార్చుకోవాల్సిందిగా ఒత్తిడి తెస్తాడు. తెలుగు, కన్నడ, మరాఠీ లాంటి అనేక భాషలను నిషేధించి కేవలం ఉర్దూ మాత్రమే ఉండాలని చట్టం తెస్తాడు. తమకి ఇష్టమొచ్చిన రీతిలో ప్రజలపై పన్నులు విధిస్తూ, ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ సైన్యం ఒక మారణహోమాన్ని సృష్టిస్తుంది. వారికి ఎదురు తిరిగిన గ్రామాలను స్మశానవాటికలా తయారు చేస్తారు. అప్పటి భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలన చేస్తున్న మారణ కృత్యాలను తెలుసుకొని సైనిక చర్యకి పూనుకోవాలని అనుకుంటారు. నిజాం పాకిస్తాన్ సహాయం కోరి, భారత సైన్యం రాకుండా తెలంగాణ ప్రాంత సరిహద్దులన్నింటినీ మూసివేస్తాడు. ఇటువంటి పరిస్థితుల్లో భారత సైన్యం ఏవిధంగా హైదరాబాద్ చేరుకుంది, ఎలా నిజాం పాలనకి చరమగీతం పాడింది? తెలంగాణ ప్రజలు ఎటువంటి పోరాటం చేశారు? ఇవన్నీ 'రజాకార్' సినిమాలో చూపారు. హిందూ స్త్రీ కనపడితే చాలు అప్పట్లో ఎంత పైశాచికంగా రజాకార్ సైన్యం ప్రవర్తించారు అన్నది చరిత్ర పుటల్లో చెప్పే సత్యాలు. ఈరోజుకి మన పూర్వీకులని అడిగితే చెబుతారు. మత మార్పిడులు, అనేకరకాలైన పన్నులు, మాటవినని ప్రజలను చిత్ర హింసలకు గురిచేయడం, సజీవ దహనాలు, ఒకటేమిటి రజాకార్ సైన్యం ఒక మారణహోమం సృష్టించింది. అవన్నీ దర్శకుడు వెండితెరపై కళ్ళకు కట్టినట్టుగా చూపించాడు. తెలంగాణ ప్రజలనుండి ఒక్కొక్క నాయకుడు రజాకార్ సైన్యానికి ఎదురొడ్డి నిలబడటం, ప్రజాసమీకరణ చేయడం, చివరికి సైన్యం చేతిలో ఓడిపోవటం, అవన్నీ దర్శకుడు చక్కగా చూపించగలిగాడు. అలాగే భైరాన్ పల్లె గ్రామ వాసుల సాయుధ పోరాటం.. ఈశ్వరయ్య, గండయ్య టీమ్ నిజాం ప్రభువుపై బాంబు దాడి, ఇవన్నీ బాగుంటాయి. ఇది అందరికీ తెలిసిన కథే అయినా, కమ్యూనిస్ట్‌ల పాత్ర కూడా కీలకం. మొత్తం మీద దర్శకుడు యాట సత్యనారాయణకి కథపై పట్టుతో వున్నది వున్నట్టుగా తీసి చూపించడంలో కృతకృత్యులయ్యారు. ఇక నటీనటుల విషయానికి వస్తే ఖాసిం రజ్వీ పాత్రలో రాజ్ అర్జున్ ఆ పాత్రలో జీవించేశాడనే చెప్పాలి. హావభావాలు, అతని నటన, అసలు నిజంగా ఖాసిం రజ్వీ తెరమీద కనిపించాడు అన్నంత అద్భుతంగా పోషించారు. అతని చేత అంతలా చేయించిన దర్శకుడిని ప్రశంసించాలి. అలాగే నిజాంగా మకరంద్ దేశ్ పాండే ఆ పాత్రలో ఒదిగిపోయాడు. వల్లభాయ్ పటేల్‌గా రాజ్ సప్రూ మంచి ప్రతిభ కనపరిచాడు. జాన్ విజయ్ నిజాం ప్రధానిగా పరవాలేదు అనిపించాడు. ఇక చాకలి ఐలమ్మగా ఇంద్రజ చేసిన పాత్ర మెరిసింది. రాజా రెడ్డిగా బాబీ సింహ ఒక ముఖ్య పాత్రలో వచ్చి తళుక్కున మెరుస్తాడు. అనసూయ పాత్ర చిన్నదే అయినా, ఒక బతుకమ్మ పాటలో కనిపించడమే కాకుండా, తరువాత వచ్చే సన్నివేశంలో చేసిన నటన హైలైట్ అని చెప్పాలి. నటి వేదిక సంతవ్వగా కనబడుతుంది. ప్రేమ కూడా ఒక మంచి పాత్ర చేసింది. ఇలా నటీనటులు అందరూ ఎంతో చక్కగా నటించబట్టి సినిమా ఎంతో ఆసక్తికరంగా సాగిందని చెప్పాలి. నిజాం పాలనకు, ఖాసిం రజ్వీ తన రజాకార్ సైన్యంతో చేసిన మతోన్మాద మారణ హోమానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఎటువంటి సాయుధ పోరాటం చేశారు, ప్రజలు ఎలా తిరగబడ్డారు అనేది చరిత్ర పుటల్లో, పుస్తకాల్లో వున్న కథకి అద్భుతమైన తెర రూపం ఇచ్చాడు దర్శకుడు యాట సత్యనారాయణ.

## హ్యాష్ ట్యాగ్ వాడకంలో ప్రభాస్ రికార్డ్




ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొందనుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.



## మంచి సినిమా అయితే ఆడుతుంది సౌత్..నార్త్ తేడా లేదన్న బన్నీ

మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్టీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్ధాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుందని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రధారులు. ఆగస్టు 15న విడుదల కానుంది.

## ఆనంద్ దేవరకొండ బర్త్‌డే డ్యూయెట్ సినిమా నుంచి లుక్ విడుదల



ఆనంద్ దేవరకొండ చేసిన అతి తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. రీసెంట్‌గా వచ్చిన 'బేబీతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని సైతం సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన పాత్రలను ఎన్నుకుంటూ.. హీరోగా తన రూటే సెపరేటు అనిపించుకున్న ఆనంద్ దేవరకొండ చేస్తున్న మరో విభిన్న చిత్రం 'డ్యూయెట్'. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ 'డ్యూయెట్' చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి15 శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ 'డ్యూయెట్' సినిమా నుండి.. ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈ సినిమా ఉంటుందని, ఆనంద్ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడుతుందని చెబుతూ.. ఆనంద్‌కు మేకర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేశ్ ఇంట పెళ్లి సందడి



టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. ఆయన రెండో కుమార్తె హయ వాహినికి విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడితో వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మెహందీ వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను నమ్రతా శిరోద్కర్ షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. గతేడాది అక్టోబర్‌లో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు పెళ్లికి కూడా టాలీవుడ్ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. రామానాయుడు స్టూడియో ఈ వివాహానికి వేదిక కానున్నట్లు సమాచారం. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు పిల్లలు. ఆశ్రిత, హయ వాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**